# 10 వ తరగతి
# తెలుగు (సంయుక్త భాష) (N) (Composite Lang)

## కృత్యపత్రికను (Activity sheet)ను తయారుచేయు ఉపాధ్యాయులకు/ paper-settersకు సూచనలు:

(1) కృత్యపత్రికను 40 గరిష్ఠ మార్కులకు తయారుచేయవలెను.

(2) ఇందులో గద్యభాగమునకు 12 మార్కులు, పద్యభాగమునకు 10 మార్కులు, వ్యాకరణమునకు 6 మార్కులు, మరియు లేఖన కౌశల్యమునకు 12 మార్కులు కేటాయించబడినవి. సంయుక్త భాషనుందు అపరిచిత గద్యము, అపరిచిత పద్యములుండవు.

## గద్యభాగము (Prose)

(3) ఇందు రెండు గద్యములను పాఠ్యపుస్తకము నుండి ఇవ్వవలెను. ఒక్కొక్క గద్యము 60 నుండి 80 పదములు కలిగి యుండవలెను. ఒక్కొక్క గద్యమునకు 6 మార్కుల చొప్పున రెండింటికి 12 మార్కులు ఉండును.

(4) గద్యమునకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును (అ) ఇవ్వవలెను. ఇది 4 అంశములతో కూడి యుండవలెను. వీటిలో ఇవ్వవలసిన కృత్యములు క్రింది విధముగా నుండును.

(A) ఎవరు ఎవరితో పలికిరి.

(B) తప్పొప్పులను గుర్తించి రాయుట.

(C) ఖాళీలను పూరించి రాయుట

(D) కుండలీకరణంలలో ఇచ్చిన పదముల సహాయంతో ఖాళీలను పూరించుట.

(E) వాక్యాలను సరైన కాలక్రమంలో అమర్చి రాయుట.

(F) సరైన సమాధానమును గుర్తించి రాయుట.

(G) అల్లిక (Web) ఆధారంగా అంశములను వివరించుట.

(H) జతపరచుట.

(I) అసంపూర్తి వాక్యాలను పూరించి రాయడం.

(5) గద్యము క్రింద (ఇ) అను ఒక వ్యాకరణ కృత్యము/శబ్దసంపత్తి కృత్యము 2 మార్కులకు కేటాయించబడినది. వ్యాకరణ కృత్యము నిచ్చిన 2 అంశములను అడగవలెను. శబ్దసంపత్తి కృత్యమునిచ్చిన 4 అంశములను అడగవలెను. వీటిలో ఇవ్వవలసినవి:

(A) వచనములు మార్చి రాయుట/వచనములను గుర్తించుట.

(B) వాచకములను గుర్తించుట/వాచకములను మార్చి రాయుట.

(C) కాలములను గుర్తించుట.

(D) ఇచ్చిన పదములను/జాతీయములను సొంత వాక్యములందు ప్రయోగించి రాయుట.

(E) సమానార్థకములను రాయుట.

(F) వ్యతిరేకార్థకములను రాయుట.

(G) వాక్యమునందు గుర్తింపబడిన పదములకు వాక్యాంగములను రాయుట.

(6) స్వీయవ్యక్తీకరణ: గద్యము ఆధారంగా ఇవ్వబడు స్వీయవ్యక్తీకరణ (ఉ) కృత్యమును విద్యార్థులు తమ సొంతమాటలలో 6 నుండి 8 వాక్యములలో రాయవలెను. దీనికి 2 మార్కులు కేటాయించబడినవి.

## పద్యభాగము (Poetry)

(7) ఇందులో రెండు పద్యఖండికలను చదువబడిన పద్యభాగము నుండే ఇవ్వవలెను. ఒక్కొక్క పద్యఖండిక యందు 2 లేదా 3 పద్యములను ఇవ్వవచ్చును. ఒక్కొక్క పద్యఖండికకు 5 మార్కుల చొప్పున రెండింటికి 10 మార్కులు ఉండును.

(8) పద్యములకు ముందు తప్పనిసరిగా ఒక కృత్యమును ఇవ్వవలెను. ఇది 4 అంశములతో కూడి యుండవలెను. గద్యభాగంలో 4వ అంశము (point)లో వచ్చిన A నుండి I వరకు గల కృత్యములలో ఏదేని ఒక దానిని అడగవచ్చును.

(9) పద్యముల తరువాత ఒక కృత్యము (ఇ) వచ్చును. ఇది శబ్దసంపత్తి కృత్యము. దీనికి 1 మార్కు కేటాయించబడును. ఇది 2 అంశాలు కలిగి యుండవలెను. వీటిలో ఇవ్వవలసిని కృత్యములు:

(A) సమానార్థకములు

(B) వ్యతిరేకార్థకములు,

(C) పదములు/జాతీయములను సొంతవాక్యములందు ప్రయోగించి రాయుట.

(10) కృత్యము (ఉ) పద్యభాగము ఆధారంగా (అనగా సందేశము/భావార్థము) అడిగిన విషయాన్ని విద్యార్థి 6–8 వాక్యములలో తన సొంతమాటలలో రాయవలెను. దీనికి 2 మార్కులు కేటాయించబడినవి.

గమనిక :

I, II విభాగములలో దేనికది వేరుగా కృత్యములు రావలెను. వచ్చిన కృత్యములు పునరావృతం కాకుండా చూడవలెను.

## వ్యాకరణము (Grammer)

(11) వ్యాకరణమునకు మొత్తము 6 మార్కులు కేటాయించబడినవి. పాఠ్యపుస్తకమునందలి పద్య గద్యముల నుండి వ్యాకరణాంశములు అడుగవలెను. ఇందు 3 రకముల కృత్యములుండును. ఒక్కొక్క కృత్యమునకు 2 మార్కులు. అవి క్రింది విధంగా నుండును.

(A) ఏవేని రెండు సామాన్య/సంయుక్త వాక్యరకములను గుర్తించి రాయడం.

(B) ఏవేని రెండు గుర్తించబడిన ప్రత్యయములకు విభక్తి పేర్లను రాయడం.

(C) ఏవేని రెండు గుర్తింపబడిన పదములు ఏ భాషాభాగములకు చెందినవో రాయడం.

# లేఖన నైపుణ్యము (Writing Skill)

లేఖన నైపుణ్యమునకు 12 మార్కులు కేటాయించబడును. ఇందులో 3 కృత్యములుండును. ఒక్కొక్క కృత్యమునకు 4 మార్కులు.

(12) అనధికార లేఖను అంశాల ఆధారంగా ఇవ్వవలెను. విద్యార్థి 60 నుండి 80 పదముల లేఖను రాయవలెను. (Informal letter)

(13) అనువాదము (Translation): ఇందులో ఏదైనా ఒక అంశమునకు సంబంధించిన 4 వాక్యములు ఆంగ్లమునందు ఇవ్వవలెను. విద్యార్థి దానిని తెలుగునకు అనువదించవలెను ఒక్కొక్క వాక్యమునకు 1 మార్కు.

(14) ఇవ్వబడిన అంశముల ఆధారంగా కథను రాసి నీతిని తెల్పవలయును (60-80 పదములు) (Story wirting based on points)

(లేదా)

ఇవ్వబడిన అంశముల ఆధారంగా 60 నుండి 80 పదముల సంభాషణను రాయవలెను. (Dialogue wirting based on points)

# 10వ తరగతి తెలుగు ప్రథమ భాష/ద్వితీయ-తృతీయ భాష/సంయుక్త భాష కృత్యపత్రిక మరియు నమూనా ఉత్తరపత్రికను తయారు చేయు ఉపాధ్యాయులు/paper-setters కింది జాగ్రత్తలను పాటించవలెను:

(1) కృత్యపత్రిక స్వరూపము (Format of Activitysheet)ను చూడవలెను.
(2) కృత్యపత్రికకు అవసరమైన బ్లూప్రింట్ తయారుచేసికొనవలెను.
(3) పాఠ్యపుస్తకము మరియు ఉపాధ్యాయ 'కరదీపిక'లను పరిశీలించవలెను.
(4) కృత్యపత్రిక స్వరూపమును వేర్వేరు కోణాల్లో సంశ్లేషించవలయును.
(5) గద్యము/పద్యములను బాగా చదివి, అందులో వచ్చు సరియైన కృత్యములనివ్వవలయును.
(6) కృత్యపత్రికకు అవసరమైన చిత్తుకాగితపు పనిని (Rough work) తయారు చేసికొనవలెను.
(7) కృత్యములను గైడ్ల నుంచి ఇవ్వరాదు.
(8) గద్య/పద్యభాగములు పాఠ్యపుస్తకం నుంచే ఇవ్వవలయును. అవి పూర్తి ఉద్దేశ్యం కలిగి ఉండవలెను.
(9) గద్య/పద్యభాగములు విద్యార్థి చదువుటకు అనుకూలంగా తగినంతగానే వుండవలెను.
(10) అపరిచిత గద్యములకు వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, పిల్లల సాహిత్యమునకు సంబంధించిన పుస్తకములు మొదలగు వాటిని ఆధారంగా తీసుకొనవలయును.
(11) గద్యము/పద్యములు లింగ, జాతి, మత, భాషాభేదములను ఉద్దేశించినట్లుగా వుండరాదు.
(12) గద్యము/పద్యములు ఏ రాజకీయ పార్టీకి సంబంధించనవై వుండరాదు.
(13) పద్య/గద్యములు 10 జాతీయ లక్ష్యములలో ఏదైనా ఒక విలువను కలిగి యుండవలెను.
(14) కృత్యపత్రికను తయారుచేయునపుడు విద్యార్థి అనుభవమును కూడా దృష్టిలో ఉంచుకొనవలెను.
(15) కృత్యము సరియైన పదములను కలిగి యుండి, సాధ్యమైనంత వరకు జవాబులో వచ్చు పదములను గ్రహించరాదు.
(16) వ్యాకరణమునందు అక్షరములు/పదములు తప్పులు లేకుండా వుండునట్లు సరిచూచుకొనవలెను.
(17) ఒకే క్రియ పునరావృతం కాకుండా జాగ్రత్త వహించవలెను.
(18) వ్యాకరణ చిహ్నములను సరిగా అవసరమైనచోట్ల ఉపయోగించవలెను.
(19) ఇచ్చిన కృత్యము వలన విద్యార్థికి కలుగు శ్రమను పసిగట్టుట.
(20) సంక్షిప్త పదాలను (Abbreviations) వాడరాదు.
(21) మార్కులను నిర్ణయించుట మరియు విభజించుట.
(22) విద్యార్థి కృత్యపత్రికను రాయుటకు అవసరమైన సమయమును కేటాయించుట.
(23) కృత్యము ఇచ్చేముందు విద్యార్థి దానికి రాయు జవాబును గూర్చి ఆలోచించుట.
(24) ఇచ్చిన కృత్యములు వేరే వాటిని పోలియున్నవా? లేవా? సరిచూచుట.
(25) వ్యాకరణంలో కృత్యములు పునరావృతం కాకుండా చూచుట.
(26) కృత్యములకు వాటి జవాబులు సరిగా యున్నవా? లేవా? సరి చూచుట.
(27) మొత్తము మార్కులను సరిచూచుట.
(28) ఉత్తర పత్రికయందు పూర్తి జవాబులను ఇయ్యరాదు.
(29) కృత్యములకు జవాబులను సరియైన క్రమంలో రాయవలెను.
(30) స్వీయస్పందన/స్వీయవ్యక్తీకరణలో సరియైన జవాబును పద్య/గద్యములందు ఇయ్యరాదు.
(31) కృత్యములు పద్య/గద్యమునందలి జవాబులను కాకుండా వేరే ఏవైనా జవాబులను కల్గియున్నవా? పరిశీలించవలయును.
(32) కృత్యపత్రిక కృత్యములకు అనుకూలంగా ప్రత్యేకతను కలిగి యుండునట్లు చూడవలెను.